


కవిత

# గొంతు తెగిన కోయిల

సాయంత్రం.

ఇంటిముందు ఖాళీజాగాలో చాపలు పరుచుకుని కూర్చున్న పిల్లలకు సరళీ స్వరాలు చెబుతున్నారు మాస్టారు.

సా... రి. గా.. మా.

స్వరయుక్తంగా తాను పలుకుతూ— శిష్యబృందంచేత సరిగా పలికించడానికి శ్రమపడుతున్నారు

షడ్జమందాటుతూంటే ఆయన గొంతు వణుకుతూంది. ఊపిరందడం కష్టమౌతూంది.

అవును ఆయన వయసు తక్కువేమీ కాదు. అరవై దాటింది. మామూలుగా అయితే విశ్రాంతి తీసుకోవలసిన వయసు. కాని— ఆయన నొసట విశ్రాంతి అనేది రాసిపెట్టినట్లు లేదు. విధాత గొంతు పలికిస్తే తప్ప డొక్కాడని జీవితం ఆయనది. మొదటి నుంచి అంతే. ఐతే—

శారదకి పదమూడేళ్లు నిండినప్పటి నుంచీ ఆయనకు కొంత వెసులుబాటుండేది. ప్రారంభదశలో ఉన్న పిల్లలకి సరళీస్వరాలూ జంటస్వరాలూ అవీ ఆమే చెప్పేది. కృతులవరకూ వచ్చిన వాళ్లకి మాత్రమే ఆయన చెబితే సరిపోయేది.

ఈ క్షణాలలో ఆయనకు శారదే జ్ఞాపకం వొస్తూంది.

చిట్టితల్లి.. ఎలా ఉందో ఏమో! వెళ్లాక ఉత్తరమయినా రాయలేదు. ఈ నాన్నని మరిచిపోయావా అమ్మా? అనుకున్నారాయన దీనంగా. అంతలోనే— సర్దుకున్నారు.

మరచిపోతే మాత్రం అసహజత ఏముంది? నిజానికి— యిప్పుడామె తనని మరచిపోడమే చాలా సహజం. కొత్తగా— పెళ్లయి— కాపురానికి వెళ్లిన అమ్మాయికి భర్తతప్ప ప్రపంచంలో మరేమీ కనిపించదు. కనిపించ కూడదుకూడా. పది కాలాలకీ వాళ్లిద్దరూ అలాగే పచ్చగా ఆనందంగా ఉండాలి. కలకాలం హాయిగా ఉండాలి.

ఆయన— భుజంమీదున్న ఉత్తరీయంతో కళ్లు అద్దుకున్నారు. ఎవరో అమ్మాయి అడిగింది. "శృతి— తప్పినట్లున్నాను కదండీ!" ఆయన వీణ అందుకుని— శ్రుతి సరిచేసి యిచ్చారు.

ఒక్క—సారి ఆయనకనిపించింది— వీణకయితే శ్రుతి సరిచేయగలిగాను. జీవన వీణ?

గాత్రం సాధనచేస్తున్న అమ్మాయి రిషభం దగ్గరే ఆగిపోయింది ఆపైన ఆరోహనకు కంఠం సాగనట్లు.

వయొలిన్ అమ్మాయి— తడుముకుంటున్నట్లు.. మెల్లగా మధ్యమం నుంచి పంచమానికి ఆరోహణ— సాధిస్తూంది చాలా శ్రమపడుతూ.

మాష్టారికి— తన జీవితగమనమే గుర్తు వచ్చిందా గమకాలలో.

* * *

వయసు వికసించేవేళ— హృదయంలో అనురాగాలు పల్లవించే తరుణంలో... తన జీవితానికి సహచరిగా— ఏనాటి అదృష్టానికో ప్రతిఫలంలా . వరంలా లభించింది శాంత. సార్థక నామధేయ. తన వంటి పేదకు— శాంత నిజంగా పెన్నిధే. ఆమె అనురాగమయి. అపురూప స్త్రీ. అయ్యవారి నట్టిల్లులాంటి తనయింట ఉండీ— ఆమె ఎన్నడూ ఖిన్నురాలు కాలేదు. అదీయిదీ— కావాలని వేధించనూ లేదు. ఆమె ఒక మోహనరాగం. ఆమె సన్నిధిలో సంతోషానికే తప్ప విచారానికి వీలులేదు.

ఆమే తనూ జంటస్వరాలే అయ్యారు. తమ దాంపత్యం స్వరమేళ అయింది. రాగమూ రాగిణీలా కలిసిపోయారు. సాహిత్యమూ స్వరమూ— వీటి సమ్మేళనంలా సాగుతూ వచ్చింది సంసారం. తమ సంసారం నిజంగా సంగీతమే.

మధుర సంగీతం. దాని రాగాలు అను

రాగాలు. చ క్కని పాటలా- తమ దాంపత్య జీవితమూ కొంగమనాన్ని విస్మరింప జేసింది.

యౌవనం ప్రొద్దు తిరుగుతున్న వేళ- ఎందుకో- లోటనిపించింది-

అడిగాడతను. "కాంతా! ప్రతిస్త్రీ మాతృత్వంకోసం తహతహ లాడుతుం దట నీకీలోటు బాధించడంలేదూ?"

మందహాసం.... ఒక రాగంలో మరో రాగం కలిసి దేని ఛాయా స్పష్టంకానట్లు.

"మీరు- నాకు పదిమంది పిల్లలపెట్టు. నాకు లోటేమిటీ?"

ఆమె సమాధానం తనకి తాత్కాలి కంగా ఉపశమనం కలిగించింది

"మన యిల్లు ఎప్పుడూ పిల్లలతో కలకలలాడుతూనే ఉంటుంది మీ దగ్గర సంగీతం నేర్చుకునేందుకు వచ్చే శిష్యు లందరూ నాకు పిల్లలే ఇయు సరేనరి."

కొన్ని రాగాలకి లాగే కొందరు స్త్రీల హృదయపులోతూ ఓపట్టాన అందదు.

కాంత ఎప్పుడూ ప్రశాంతంగానే కనిపించేది. విసుగనేదే కనిపించేదే కాదామెలో. ట్యూ ష న్ కి వచ్చే పిల్లలందరూ ఆమెను "అమ్మా" అనే పిలిచేవారు.

తను- ధనికుడు కాదు. సంగీతం తప్ప మరే విద్యలోనూ ప్రయోజకత్వమూ లేదు. ఆ సంగీతమయినా తను నేర్ప గలదే తప్ప- పలికేందుకు పనందుగా ఉండే కరంకాదు తనది. కనుక కచేరీల జోలికి పోలేదు. అదినుంచీ, విద్యార్థులు చెల్లించే గురుదక్షిణే తనకి ఆదాయం. తనేంతెచ్చినా దానితోనే తనకు అన్నీ అమర్చిపెట్టేది కాంత. ఆమె అన్న పూర్ణే తనపాలిటి దేవతే.

ఒకనాడు- కాంత సిగ్గుపడుతూ- ఏకాంతంలో- కమ్మని పాటలాటి మాట తన చెవివివేసింది. వీనుల విందయిన కంఠంనుంచి శాస్త్రీయ సంగీతం విన వచ్చినట్లు- తను పులకించిపోయాడు.

"నిజమేనా కాంతా?" కౌగిటిలోకి తీసుకుని అడిగాడు.

"ఊఁ." గువ్వలా వొదిగిపోతూ పావురంలా కువకువలాడింది.

జీవితం ధన్యమనిపించింది.

ఇక- యిరువురి మధ్య చిలిపిచిలిపి రాగాల జల్లులే.

"పాప పుడుతుంది. పేరు- శారద."

తను అన్నట్లే జరిగింది. కాని-


మధుర సంగీత ప్రసారం వినేందుకు వచ్చిన త్రాచుపాము తనతోపాటు విషపు కోరలనుకూడా వెంటబెట్టుకు వచ్చినట్లు...

వరం- వెనుక శాపదంష్ట్ర.

శారదనిచ్చి- కాంతను పుచ్చేసు కుంది విధి.

హృదయ పటలంమీద రాతి గదతో బలమైన దెబ్బ. ప్రపంచం శూన్యమే అనిపించింది. తనలోని రాగం యింకి పోయింది. విరాగే అయ్యాడు. కాని-

శా... ర....ద....




జీవితంవేపు లాగింది- విద్యుక్త ధర్మం గుర్తింపజేసి

ఇక తన సర్వస్వమూ శారదే అయింది.

ఉండీ ఉండీ శారద జ్ఞాపకాలు. చీకట్లో .. ఏకాంతంలో.... శివరంజని ఆలాపన వయొలిన్ పలికే విషాదపు సుడులలో కలిసి కరిగిపోకుండా- శారద పిలుపు, తన ఉనికిని జ్ఞాపకంచేస్తూ. కర్తవ్యం గుర్తుచేస్తూ.

వేచి- ఆమెను చేతులలోకి తీసుకునే వాడు.

హృదయంలో స్పందన- జీవితాని కర్థం తెలుస్తునట్లు.

తన ఇంటికి వెలుగు శారదే

సకల సంగీతాలూ ఆమే తను వ్రాసింది ఆమెకోసం.

శారద- మూడో సంవత్సరం నుంచే తన ననుకరిస్తూ గొంతుకు వంతపాడేది. శ్రావ్యమైన కంఠం తను మురిసి ముగ్ధుడయ్యేవాడు. ట్యూషన్ పిల్లలకు చెబుతూంటే వినగానే పట్టుబడేదామెకు సంగీతసారం. పదేళ్ళకే సంగీతంలో ఆమె పండితురాలయింది. తంబురా శ్రుతిలో ఆమె గొంతుకలిపి గానం చేస్తూంటే తనకామె సురో మీరాలా అనిపించేది. తండ్రిని మించిన తనయ అయిందామె. పేరుకి తను సంగీతం

మాస్టారు. కానీ- పాటలు శారదే చెప్పేది. ఆమె- అటు శాస్త్రీయ సంగీతంతోపాటు లలిత సంగీతమూ సాధన చేసేది. ఏ బ్యాండుమేళంవారో వస్తే- సినిమాపాటలకు స్వరాలు చెప్పి పంపేది.

శారద- మళ్లీ శాంతలాగే యింటి బాధ్యత అంతా వహించేది. ఆ విషయంలో తనకు ఏచింతా లేకుండా చేసేది. ఏ విషయమూ తను పట్టించుకోవలసిన అవసరమే ఉండేదికాదు. ఇంటి ముందర పూలమొక్కలు పెంచింది. రాత్రులు... వెన్నెల్లో పూల మొక్కల మధ్య పాఠాలు చెబుతూంటే పిల్లలు గొంతెత్తి సంగీతాధ్యయనం గావిస్తూంటే ఎంత సుందరమైన అనుభూతి అది. శారదకి తను తండ్రి కాదు, కొడుకే! అలాగ చూసుకునేది చిట్టితల్లి!

కాలం క్రూరమైనదీ కఠినమైనదీ.

మెలకువ- సుందర స్వప్నాలని భంగపరిచేటట్లు- కాలగమనం మానవ జీవితంలోని సుఖమయ ఘట్టాలకు తెరవేస్తుంది. జీవితాలతో ఆటలాడుతుంది. జీవనవాహిని ప్రశాంతంగా ప్రవహించిపోనివ్వదు.

శారదకు వివాహం చెయ్యాలిట తను! ఇరుగు పొరుగువారు హెచ్చరించారు. ఎవరెవరో పెద్దమనుషులు సంబంధాలు తేసాగారు. ఎక్కడెక్కడినుంచో ముక్కూ మొహమూ తెలియని మనుషులు రావడం.... శారదను చూడడం.... ఐదువేలో పదివేలో అడగడం. అడ్డదిడ్డపు ప్రశ్నలన్నీ వేయడమూ!

ఎలాగ భరించిందో చిట్టితల్లి!

ప్రతి అమ్మాయి జీవితంలోనూ యీ పెళ్ళి చూపుల అపశ్రుతుల గీతాలు వినిపించక మానవుట!

ఊర్వశంతటి సౌందర్యవతి పెళ్ళిచూపులకు కూర్చుంటే- "వంటొచ్చునా?" అన్న ప్రశ్నకు సమాధానం చెప్పి తీరవలసిందేనట. సంగీత సరస్వతిని కూడా చచ్చు ప్రశ్నలతో హింసించి వదులుతారట యీ తతంగంలో. ఆ వైఖరి చూసి తనకే గుండెల్లో గునపాలు గ్రుచ్చినట్లయింది.

వేలకివేలు తనెక్కడినుంచి తేగలడు? అయినా వాళ్ళ మూర్ఖత్వం కానీ, కమ్మని కంఠమున్న కన్య చాలదనా కట్నం కోసం కక్కుర్తిగా కోరడం! శారద- పన్నెత్తి పలికితే పున్నాగవరాళే. నవ్వితే- కలహంస ధ్వనే. ఆమె ఉన్న యింట అనునిత్యమూ రాగఝరులే. కామధేనువు విస్తానంటే కట్టుతాడు కూడా అడిగినట్లు శారద చాలక కట్నం కూడా కావాలా!?

చివరకొక యోగ్యుడు తారసిల్లాడు. శారద పాట విన్నాడు మరేమీ మాట్లాడలేదు. కట్నాలూ కానుకలూ కోరలేదు. శారదను వివాహం చేసుకుంటానన్నాడు. అంతే నెల తిరక్కుండా- ఆశ్చర్యకరంగా- శారద వివాహం జరిగి

పోయింది మణులు బంగారంలోనే పొదగబడతాయి తప్ప యిత్తడిలో యిమ డవు. గానకోకిల అయిన శారదకు సంగీత ప్రియుడైన సంశీనాథ్ భర్తగా లభించాడు. ఆ విషయం తనకెంతో తృప్తి నిచ్చింది చాలామంది అమ్మా యిల్లా శారద సంగీతం పెళ్ళితో సరి కాదు ఆ దివ్య వరాన్నమె జీవితాం తమూ నిల్పుకోగలదు. తీపేకొద్దీ రాగమూ, వినేకొద్దీ సంగీతమూ.

శారద తనను వదలి వెళ్ళిపోతుంది. తను ఒంటరి వౌతాడు.

ఈ ఆలోచన తనని ఎంతో బాధిం చింది. కాని- భరించక తప్పలేదు

తనని వదలలేక వదలలేక కన్నీరు నిండిన కళ్ళతో చూసి- కదిలిపోయింది శారద.

హృదయం శూన్యమైపోయింది. జీవితం ఎడారిలా అనిపించింది.

ఏమిటిది ?

అప్పుడు- శాంత

ఇప్పుడు- శారద.

ఎవరూ మిగలలేదు తనకి. ఏమీ మిగలలేదు జీవితానికి

సహస్రకోటి రాగాలను సప్తస్వరాలు యిముడ్చుకున్నట్లు. శతకోటి దుఃఖ భావనలను మానవ హృదయం యిముడ్చుకుని తీరవలసిందేనా ?

దుఃఖంతో తన గుండె శకలా లౌతున్నట్లే కనిపించిందా క్షణాలలో.

ఎవరో తనను రక్షించారు.

అనునయించారు.

మళ్లీ జీవితంలోకి బలవంతంగా ప్రవేశపెట్టారు.

ఈసారి- శిష్యురాళ్ళు.

శారద వెళ్లి నెల కావొస్తూంది

ఇంకా ఆమెనించి ఉత్తరం రాదేం ?

నూతన దాంపత్యం - మోహనరాగం ఆలపిస్తూ మిగిలిన మనుషులనీ, మమత లనూ మరచిపోయిందేమో ?

కదన కుతూహల రాగంలా పరవళ్ళు తొక్కే- పరువం. పాత రోజులనీ పాత మనుషులనీ జ్ఞాపకం తెచ్చుకోనిస్తుందా ?

అందుకే చిట్టితల్లి జాబు రాయక పోతే- విచారించ పనిలేదు సంతోషిం చాలి తప్ప.

"మాస్టారూ... "

"ఊఁ."

"మేం వెళ్తున్నాం." చెప్పి వెళ్ళి పోయారు పిల్లలు.

ఇంకా- సాయంత్రం మిగిలే ఉంది కొంచెం.

"సంగీతం మాస్టారూ !" గుమ్మం దగ్గర పిలుపు.

"ఎవరు నాయనా -"

"మీకు ఉత్తరం ...ది..."

"ఎక్కడినుంచి ...బాబూ నా ...తల్లి నుంచేనా ?

"ఔనండీ. మీ అమ్మాయినుంచే ఐరుదైన కవ రందించి వెళ్ళిపోయాడు

మాస్టారి అస్వస్థత కవధి లేదు.

చిట్టితల్లి ఉత్తరం రాసింది.

పొంగిపోతూ- కవరు కళ్ల దగ్గరగా తెచ్చారు.

అక్షరాలు అలికేసినట్లు అస్పష్టంగా.

కళ్లజోడుకోసం లోపలికి నడిచారు హడావిడిగా. గూట్లోంచి కళ్లజోడు తీసుకుని తగిలించుకున్నారు.

ఆయన హృదయం తొణికిసలాడి పోతూంది

తాను రాసిన ఉత్తరం... శారదే [illegible] తున్నారు.

వెలుగు చాలక దీపం వెలిగించి- ఉత్తరం చదవసాగారు

* * *

నా [illegible]


నువ్వు క్షేమంగా ఉన్నావని ఆశిస్తాను.

నీకిన్నాళ్ళూ ఉత్తరం రాయనందుకు చాలా బలమైన కారణం ఉన్నా- నన్ను నేను క్షమించలేను నాకు తెలుసు. నువ్వు ఆత్రంగా నా జాబుకోసం ఎదురు చూస్తుంటావని [illegible] అయినా వ్రాయలేక పోయాను యింతకంటె ముందుగా. నేను చేసే తప్పులని దయతో . ప్రేమతో మన్నించు

ఇంటిగుట్టు లంకకి చేటు- అని తెలుసు కాని- వంశీనాధ్ గురించి ఒక విషయం చెప్పక తప్పడంలేదు. ఒకపక్క- సిగ్గుపడుతూ, మరోపక్క- క్షోభిస్తూ- మీకి విషయాలు వ్రాస్తున్నాను, తప్పేమో అవి అనిపిస్తున్నా నువ్వుకాక యింకెవ రున్నారు నన్నర్థం చేసుకోగల నా మనుషులు?

వంశీనాథ్ సంగీతప్రియుు లనగానే నువ్వు ఉప్పొంగిపోయావు. నావంటి అదృష్టశాలు లింకెవరూ ఉండ రనుకున్నావ్. నా జీవితమూ సంగీతమూ సార్థకమయ్యాయని అభినందించావ్. కాని - వారి 'సంగీతప్రియత్వా'ని కర్థం వేరన్నా! దురదృష్టవశాత్తూ అది తొలి రోజుల్లోనే నాకు తెలిసిపోయింది. నీ దగ్గర దాపలేక నీకు వ్రాసి బాధించడం...

వారి వృత్తి- గాయనీ, గాయకులను గాలించి, గుర్తించి- రికార్డింగ్ కంపెనీ లకూ, సినిమాలకీ, ఆకాశవాణికీ పరి చయం చెయ్యడం తద్వారా తను కొంత ధనం ఆర్జించడం. అంటే- దాదాపు కమి షన్ వ్యాపారం వంటిదన్నమాట. ఏ కంఠం రికార్డింగ్‌కి సరిపడుతుందో, ఎవరి గొంతు సినిమాలకి పనికొస్తుందో ఆయన ఇట్టే కనుక్కోగలరు. మన ఇంటికి వచ్చిందీ ఆయన అటువంటి ఉద్దేశం తోనే. నా కంఠం వినగానే వారికి చాలా ఆశ లురయింది- వ్యాపారంలో బదులు వివాహంలో భాగస్వామినిగా చేసు కున్నారు. వారితో కాపురం ప్రారంభించిన మూడవ రోజునే ఒక గ్రామఫోను రికార్డు కోసం నాచేత పాడించి నా పాట రికార్డు




చేశారు. ఆ పాట – శాస్త్రీయ సంగీతం కాదు. లలిత సంగీతమూ అనడానికి వీల్లేదు. ఎందుకంటే – ఆ పాటలో లాలిత్యం లేదు. ఊరపు మాత్రం ఉంది. సామాన్య ప్రజానీకాన్ని తృప్తిపరచగలిగే తీరులో పాడించారా పాట. అయిష్టంగా ఉన్నా వారి మాట కాదనలేక పాడాను. నేను ఎక్కువగా యిటువంటి పాటలు పాడవలసి ఉంటుందని వారు చెప్పేసరికి నాకు బాధే వేసింది. త్యాగరాయ కీర్తనలూ, జయదేవుని అష్టపదులూ, భజన గీతాలూ, యీ కోవకి చెందిన పాటలు నా కిష్టమని మెల్లగా చెబితే–

"అవి ప్రజలకి కక్కురలేదు. ఆ రికార్డులు అట్టే అమ్ముడుపోవు. ఏ కచేరీలోనో పాడుకుందుకు తప్ప అవి పనికిరావీ రోజుల్లో" అన్నారు వారు చిరాగ్గా. కేవలం వ్యాపారం మాత్రమే సంగీతమట ఆయనకి.

నాకు సంగీతమంటే ప్రాణమూ, ఊపిరీ, జీవిత సర్వస్వమూను. అయినా– వారికోసరం ఆ పాటలు పాడినా ఇంటి దగ్గర నాకోసం నా కిష్టమైన పాటలు పాడుకోవచ్చునని సరిపెట్టుకున్నాను.

దాంపత్య జీవితం ప్రారంభించిన ఐదవరోజు–

వారు ముందు గదిలో కూర్చుని పేపరు ఏదో చదువుకుంటున్నారు.

నాకు చేయడానికి పనేమి లేదు.

తంబురా చూసేసరికి నాకు ఉత్సాహం కలిగింది. అందుకుని కూర్చున్నాను.

నువ్వు జ్ఞాపకం వచ్చావు.

నీకు చాలా యిష్టమైన త్యాగరాయ కీర్తన "శాంతము లేక" ఆలాపన ప్రారంభించాను. మైమరపు కలిగింది. నీకూ నాకూ చాలా యిష్టమైన కృతి అది. నువ్వు నా ముందు కూర్చుని వింటున్నట్లే భావన కలిగింది. వొళ్లు మరచిపోయాను.

పల్లవి పూర్తిచేసి చరణంలో ప్రవేశించబోతున్నాను.

"శా ర దా"

ఎక్కడో కలలోలా భ్రమపడ్డాననుకున్నాను.

నాకు వినిపించనేలేదు నిజంగా.

నీకు తెలుసు నాన్నా పాటలో లీనమయ్యానో అది సమాధి సదృశస్థితే.

దార సుత ధన

"శా ర దా!" అతి బిగ్గరగా.

పాట ఆగిపోయింది.

త్రుళ్ళిపడి చూశాను.

వారు వంశీనాథ్. చాలా కోపంగా చూస్తూ- "ఒకసారి చెబితే అర్థంచేసుకోలేవూ?" అడిగారు

"ఏమిటి?" భయంగా చూశాను.

"ఈ సంగీతాలు నా కిష్టముండవని. పావుగంట పైనే అయింది నీవు పాట ప్రారంభించి... చూడు మళ్లీ చెబుతున్నాను ఈ యింట్లో పాటలు వినపడితే నేను సహించను"

నివ్వెరపోయాను.

నా చెవులను నేనే నమ్మలేకపోయాను.

'సంగీతాన్ని ద్వేషించే మనుషులుంటారా!'

మెల్లిగా అన్నాను, "గానం- జీవిత"

నా మాట పూర్తి చెయ్యనివ్వనేలేదు. కఠినంగా అన్నారు. "ఔను. అందుకే. ఇంటా బయటా ఒకటే గోలయితే భరించడం కష్టం. మనం సంగీతం మీద ఆధారపడే వాళ్ళం కావొచ్చు. అంత మాత్రాన అదే జీవితం కాదు. ఇంట్లో అయినా నన్ను ప్రశాంతంగా సుఖంగా ఉండనియ్. నీ పాటలతో నా గుండెల్లో తూట్లు పొడవకు. నన్ను విసిగించకు."

సంగీతం - విసుగు!

పాటలతో - గుండెలలో తూట్లు!!

నమ్మశక్యమేనా?

నిజంగా యిటువంటి మనుషులుంటారా ప్రపంచంలో?

వారికి - సంగీతం వ్యాపారం.


నాకు - పాటలే బ్రతుకుబాటలు.

వారి ఉద్దేశం- పాటలంటే నోటి నుంచి వచ్చేవి.

నా అనుభవం - సంగీతమంటే హృదయపు లోతులనుంచి - పొంగివచ్చేది.

అదొక ఆపుకోలేని స్పందన. ఆ ప్రవాహానికి ఆనకట్టలు వెయ్యడం అసాధ్యం.

వారికి సంగీతం - వృత్తి.




నాకు - వ్యావృత్తి

ఒక విధంగా మేము తూర్పు- పడమరలం.

నేను కాయ శక్తులా మారడానికే విశ్చయించుకున్నా నా క్షణాలలో. చేదుగా అనిపించినా - సంగీతంకంటె జీవితమే ముఖ్యమన్న సిద్ధాంతాన్నంగీకరించి- రాజీపడిపోవాలనే తలవొంచాను.

కాని -

సంగీతం - నా ఊపిరి.

గానం - నా ప్రాణం.

నేను పెరిగింది అలాగ.

నేను ఒక్కసారి ఎలా మారగలను?

ఆ వేళ

ఎందుకో మనసంతా దిగులుగా ఉంది.

గుండెల్లో గుబులు పేరుకుంటూంది.

హృదయం ఏదోలా ఉంది.

జీవితం శూన్యంతో నిండుతున్న భావం.

ఈ తపననుంచి తాపంనుంచి బయటపడాలని ఆత్రత పడుతున్నాను

గుండె గొంతులోకి వచ్చింది.

ఆవేదన ఆలాపనగా ఊపిరి పోసుకుంది

నా ప్రమేయం ఏమీ లేకుండా నాకు తెలియకుండానే

విషాద భరితమైన- శివరంజని కంఠంలోంచి అలలుగా తరంగాలుగా

నన్ను నేనే మరిచాను నా గానంలో.

ప్రపంచాన్నే మరిచాను గీతంలో.

నా వేదన కరగుతూ- హృదయం తేలికౌతూంది. నాలో చైతన్యం వెల్లి విరిసాగింది. అంతవరకూ అనుభ

విందిన అవస్థనుంచి నాకు విముక్తి కలుగుతూంది. నా సౌఖ్యం - సంగీతం నా హాయి - సంగీతం నా ఆనందం. నాదం. నా సర్వస్వమూ - సంగీతం.

ఛెళ్ళున చెంపదెబ్బ వీణతీగె తెగినట్లు

ఉలిక్కిపడ్డాను. గానం ఆగిపోయింది. కళ్ళు ఎర్రబడ్డున్నాయి. చూశాను - బేలగా. నా ఎదుట - వారు! వంశీనాథ్. బెదిరిపోయాను.

"ఏమిటి నీ పొగరు? నువ్వు ఇంట్లో ఉండాలనుకుంటే - నేను చెప్పినట్లు విని తీరవలసిందే" గర్జించారు.

భీతావహనై ముగిలిపోయాను

"గొప్ప గాయకురాలవు బయలుదేరావు! ఒక్క నిముషం ఇంట్లో ప్రశాంతంగా ఉండనివ్వవు. నా ప్రాణానికి శనిలా దాపురించావు" చీ! ఛీత్కరించారు నన్ను చూస్తూ.

ధారకట్టి ప్రవహిస్తూంది నా కన్నీరు. శబ్దం బయటకు రాకుండా కంఠం నొక్కిపట్టి ఉంచాను.

వారు కోపంగా వెళ్లిపోయారు.

నా హృదయం బ్రద్దలయింది

వారు కొట్టిన దెబ్బ - నా చెంపమీద కాదు. హృదయంమీద సంగీతంమీద.

ఖిన్నురాలి నయ్యాను

నిశ్శబ్దంలోంచే శబ్దంపుట్టింది. నిశ్చయంగా - శబ్దంకంటే నిశ్శబ్దమే గొప్పది కావచ్చు. కాని -

సంగీతం నాకు అలవాటయిపోయింది.

నిశ్శబ్దం కంటే - శబ్దమే నాకు సహాయపడుతుంది

నా బాధలూ భావాలూ బయటపెట్టుకోగలిగేది గానంలోనే. అదే నాకు శాంతి. అదే నాకు ఆనందం నేను అలాగే పెరిగాను. సంగీతం కూడా వ్యసనమే అంటే - నేను వ్యసనపరురాలినే.

గాలిని వీచవద్దంటే నీటిని పారవద్దంటే న్యాయమా?

నన్ను - పాడవద్దన్నా అంతే

నేను రాగాలతోనే ఆడుకున్నాను.

స్వరాలతోనే స్నేహం చేశాను.

రాగరాగిణులే నాకు ఆప్తులూ ఆత్మీయులూ.

గొంతు పారించి పాడుకోవద్దని ఆంక్ష పెడితే - అంతకంటే ఇంకా ఘోరమైన నిర్దాక్షిణ్యమైన శిక్షంవిధించాలి నాకు?

హృదయం స్పందించడానికి, సంగీతం పొంగిపొర్లడానికి - సమయమూ స్థలమూ వంటి నిషేధాలను నియమించడం అన్యాయం కాదూ?

నేను - ఖరీదైన చీరలూ నగలూ కోరలేదు.

పేరు ప్రఖ్యాతులకోసమూ ఐశ్వర్యం కోసమూ వెంపరలాడలేదు.

నా పాట - నా కోసం.

హృదయంలో రాగతరంగాలు ఉదయించి - పొంగులు వారుతూంటే - కంఠంవిప్పి - స్వేచ్ఛగా గానంచేసేందుకు



కూడా హద్దు అయితే- ఈ జీవితం నాకెందుకు? నేను మరేవిధమయిన స్వేచ్ఛా స్వాతంత్ర్యాలూ కోరులేదే! నాకు మనస్ఫూర్తిగా పాడుకోవాలనిపించినప్పుడు - పాడుకోనివ్వమన్నాను. ఆడదాని బ్రతుక్కి యిదీ అందని వరమేనా?

వారు – వంశీనాథ్ నిశ్చితంగానే చెప్పారు - నాకు సుస్పష్టం అయ్యేలా.

ఆయన మాటల కర్థమేమిటంటే—

ఈ యింట్లో నేను భార్యగానే ఉండాలి

గాయనిగా ఉండాలనుకుంటే- నేనీ యిల్లు వదిలిపోవాలి.

ఏ కచేరీలోనో రికార్డింగ్ కోసమో తప్ప నాకై నేను పాడుకోకూడదు.

నిర్ణయించుకోవలసింది నేనే.

నేనేమీ నిర్ణయించుకోలేకపోతున్నాను. ఒకవేపు భర్త, ఒకవేపు

సంగీతం, బలవంతంగా పాడించినా భరించగలన్నేమో కాని – పాడుతున్న పాటను మధ్యలో ఆపెయ్యమంటే కంఠం బిగిసినట్లే కదూ? పాటలతో పాటే జీవితమూ అర్ధాంతరంగా తెగిపోదూ?

నాన్నా!

నా మనసు నీకు తెలుసు.

నా పరిస్థితిని నువ్వు పూర్తిగా అర్థం చేసుకోగలవు – నీదీ సంగీత హృదయమే కనుక అందుకే – నేను నిన్నే అడుగుతున్నాను – 'నన్నేం చెయ్యమంటావు?' అని నీ జాబుకోసం ఆత్రంగా ఎదురు చూస్తుంటాను

ఇలాంటి చేదు విషయాలను నీకు వ్రాయలేకనే – ఉత్తరం వాయిదా వేస్తూ వచ్చానిన్నాళ్లూ. కొత్తకాపురంలోనిది తీపే అయితే నీకు ముందుగానే వ్రాసి ఉండేదానిని కాని – యీ చేదునిజం... వ్రాయలేక వ్రాయవలసివచ్చింది చెప్పు నాన్నా ఏంచేసేది?

"శారదా! నా చిట్టితల్లీ..." దీనంగా వెనక్కివాలిపోయారు మాస్టారు. "నీ జీవితం యిలాంటి విపరీత వింత కథ అయిందా తల్లీ? వంశీనాధ్ వట్టి మేడిపండా!! నీ సంగీతంతో తను వ్యాపారంచేస్తాడు కానీ నీ కోసం నువ్వు పాడుకునేందుకు అంక్షలా!! సంగీతం కూడా భరించలేని కిరాతకు లుంటారని నాకు ఊహాలోకంలోనైనా రాలేదమ్మా. పోతన భాగవతాన్ని కర్ణాట కిరాట కీచకుల కమ్మనివ్వని సరస్వతీమూర్తి అయిన భారతి శోకనకు కనువిప్పు కలిగించినట్లు సంగీతమూర్తి అయిన శారద విన్నా వంశీనాధ్‌కి కట్టబెట్టవొద్దని నన్ను హెచ్చరించినా బాగుండేది. అయ్యో ఇప్పుడెలా? నీకేం చెప్పడానికి నాకు తోచడంలేదు. ఈ భారతదేశంలో భర్త పరిత్యక్తకు బ్రతుకుండదు. రసమయ జీవితం నీకు సంగీతంతోనే సాక్షాత్కరిస్తుంది సంగీతాన్ని వదులుకుంటే నువ్వే మిగలవు. ఎటువంటి విషమపరిస్థితి!" మాస్టారి మనోనేత్రం ముందు ఒక దృశ్యం మెదలసాగింది

వసంతరుతువు మావిచిగురుమేసి కొమ్మమీద కూర్చుని కమ్మగా పంచమస్వరం ఆలపిస్తున్న కోయిల ఎవరో కరినాత్ముడు హఠాత్తుగా దాన్ని పట్టుకుని బంధించి గొంతు నులిమి పారేస్తున్నట్లు ఆ గొంతు తెగిన కోయిల శారదే అయినట్లు

గుండెలో భరించలేని నొప్పివచ్చినట్లు వెనక్కివాలిపోయారాయన.